అభయహస్తం కేంద్రాల సందర్శన


కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వెన్నెల


రసీదు అందజేస్తున్న నాయకులు


దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన ఏఎంసీ ఒమర్

రసూల్‌పురా: ఆరు గ్యారంటీలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి సూచించారు. కార్ఖాన సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం కేంద్రాన్ని బుధవారం ఆయన బోర్డు అధికారులతో కలిసి పరిశీలించి అక్కడకు వచ్చిన వారికి అవగాహన కల్పించారు. బోర్డు శానిటేషన్ అధికారి ఆకుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు ఇన్‌చార్జి భరత్, జమీల్, దఫేదార్ రాజేష్ పాల్గొన్నారు.

రసూల్‌పురాలో..

రసూల్‌పురా: కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వెన్నెల బుధవారం రసూల్‌పురాలోని గన్‌బజార్ కమ్యూనిటీహాల్, సీబీఎస్.నగర్ 3వ వార్డు పరిధిలోని అన్నానగర్, బాలంరాయి, మడ్‌ఫోర్ట్, కార్ఖానలోని ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద ఉన్న స్థానికులను సమస్యలు అడిగి వారి సందేహాలను నివృత్తి చేశారు.

బౌద్ధనగర్‌లో..

బౌద్ధనగర్: బౌద్ధనగర్‌లోని దరఖాస్తు కేంద్రాలను బుధవారం జీహెచ్‌ఎంసీ ఏఎంసీ ఒమర్ సందర్శించి మాట్లాడారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. దరఖాస్తులు నింపడానికి రాని వారి కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్ రాజు, సీఓ వర్థ దేవి పాల్గొన్నారు.

ఆదర్శ అవార్డుల ప్రదానం


అవార్డు అందుకుంటున్న రాజేశ్వరి

సికింద్రాబాద్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులకు ఆదర్శ అవార్డులు లభించాయి. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క, సీతాఫల్‌మండిలోని మాథూర్ విద్యాలయంతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ఆర్.రాజేశ్వరి, మీనాకుమారి, రేఖ, రేబాకప్రసాద్, పవిత్రకు ఆదర్శ అవార్డులు అందజేశారు.

చిత్రపటం బహూకరణ



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థి నేతలు జేఏసీ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ సంఖ్యలో విద్యార్థులు సచివాలయానికి చేరుకుని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కేక్‌కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఉన్న భట్టి విక్రమార్క చిత్రపటాన్ని బహూకరించారు.

దరఖాస్తులకు బారులు


నెహ్రూ పార్కు వార్డు కార్యాలయం వద్ద దరఖాస్తులు అందజేస్తున్న దృశ్యం


వార్డు కార్యాలయంలో ..

లాలాపేట: ప్రజాపాలన కార్యక్రమం తార్నాక మున్సిపల్ డివిజన్‌లో నాలుగు కేంద్రాల్లో జోరుగా కొనసాగుతుంది. ఇందిరమ్మ అభయహస్తంకు ప్రజల నుంచి భారీ సంఖ్యలో స్పందన లభిస్తోంది. తార్నాక నాగార్జున నగర్ కమ్యూనిటీహాల్, మాణికేశ్వర్‌నగర్ ఏడుగుళ్ల దేవాలయం కమ్యూనిటీహాల్, లాలాపేట వినోభానగర్ కమ్యూనిటీ హాల్, తార్నాక వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో బుధవారం దాదాపు 1767, ఇతర దరఖాస్తులు 544 సమర్పించినట్లు అధికారులు తెలిపారు.

సనత్‌నగర్‌లో..

సనత్‌నగర్: ప్రజాపాలన కార్యక్రమానికి జనం బారులుతీరుతున్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా 24 కేంద్రాల్లో తమకు నిర్దేశించి బస్తీలు, కాలనీల ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తున్నారు. అభయహస్తం గ్యారంటీ పథకాలకు సంబంధించి ఎక్కువ శాతం మహాలక్ష్మీ, గృహజ్యోతి పథకాలతో పాటు తెల్ల రేషన్‌కార్డుల కోసం ఎక్కువగా దరఖాస్తు చేసుకుంటున్నారు.

నేడు స్వీకరించే బస్తీలివే..

బన్సీలాల్‌పేట డివిజన్‌లోని నాలుగు కేంద్రాల ద్వారా గురువారం సుభాష్‌చంద్రబోస్, ఎంసీహెచ్ క్వార్టర్స్, హమాలీబస్తీ, బాపూజీనగర్, రైల్వే కళారంగ్ ప్రాంత నివాసితుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. రాంగోపాల్‌పేట డివిజన్ పరిధి కస్తూరిబానగర్, కళాసీగూడ, సోమసుందరం, బాపుబాగ్‌కాలనీ నివాసితులు, బేగంపేట డివిజన్ ప్రకాష్‌నగర్, భగవంతాపూర్, కమాన్‌బస్తీ, గురుమూర్తిలేన్ ప్రాంత నివాసితులు, మోండా డివిజన్ తాతాచారి కాంపౌండ్, గ్యాస్‌మండీ, మారుతి వీధి, పాలికాబజార్, శంకర్‌నగర్ ప్రాంత ప్రజల నుంచి స్వీకరిస్తారు. ఖైరతాబాద్ సర్కిల్ పరిధిలోని అమీర్‌పేట డివిజన్‌లోని నాలుగు కేంద్రాల ద్వారా సీ–టైపు క్వార్టర్స్, సంజీవరెడ్డి నగర్, కుందన్‌బాగ్ బస్తీ, కుమ్మరిబస్తీ, సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని నాలుగు కేంద్రాల ద్వారా శివాజీనగర్, బాలయ్యనగర్, జయప్రకాష్‌నగర్, జెక్‌కాలనీ ప్రాంత ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు.


విస్తరణలో భాగంగా తొలగించనున్న ఎస్పీ రోడ్డులోని భారీ భవన సముదాయాలు

ముందుకుసాగని ఫోర్‌వే..

ఆగిన ఆలుగడ్డ అండర్ పాస్

- అడ్డంకిగా మారుతున్న భారీ భవనాలు
- లష్కర్ ట్రాఫిక్ సమస్యలకు మోక్షమెప్పుడో..?

సికింద్రాబాద్: సికింద్రాబాద్ రహదారులు, కూడళ్ల పూర్తిస్థాయి విస్తరణ కోసం జీహెచ్‌ఎంసీ అధికారులు రూపొందించిన ప్రతిపాదనల అమలుకు మోక్షం కలగడం లేదు. ఎప్పటికప్పుడు రహదారుల విస్తరణ, భవనాల తొలగింపు కోసం కసరత్తు చేస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు కార్యచరణ అమలు చేయడంలో ప్రత్యేక దృష్టి సారించడం లేదు. వాస్తవానికి సికింద్రాబాద్ ప్రధాన రహదారులను మెట్రో కారిడార్ల నిర్మాణం సమయంలోనే పూర్తిస్థాయిలో విస్తరించారు. కొన్ని ప్రాంతాల్లో రైల్వేశాఖ, ఇంకొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు భవనాల యజమానులతో ఏర్పడిన సాంకేతిక, న్యాయ సమస్యల కారణంతో ప్రధాన రహదారులు పూర్తిస్థాయిలో విస్తరణ జరగకపోవడంతో రహదారుల విస్తరణ జరిగినప్పటికీ ట్రాఫిక్ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభించడం లేదు. పనిదినాల్లో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో మెట్టుగూడ కూడలి నుంచి ప్యాట్నీ కూడలి వరకు తరచూ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

నాలుగేళ్ల క్రితం ప్రతిపాదనలు..

మెట్రో కారిడార్ సమయంలో మొదటిసారి ఈ ప్రాంతంలో ప్రధాన రహదారుల విస్తరణ జరిగింది. ఆ తర్వాత సాంకేతిక, న్యాయపరమైన సమస్యలకు తెర దించి రెండవ విడత విస్తరణ కార్యక్రమం చేపట్టేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు నాలుగేళ్ల క్రితం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తద్వారా సికింద్రాబాద్ ప్రాంతంలోని ట్రాఫిక్ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కార మార్గం చూపేందుకు బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. తొలుత ప్రతిపాదనల అమలుకు కరోనా పరిస్థితులు ఆటంకంగా నిలిచాయి. మరో రెండేళ్లు గడిచిపోయినా విస్తరణ దిశగా అధికారులు అడుగులు వేయడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం విస్తరణ పనులను ప్రారంభించిన అధికారులు ఆరు నెలలోగా పూర్తి చేసేందుకు కార్యచరణ సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా పలు ప్రధాన రహదారుల్లోని భవనాలను తొలగింపునకు కసరత్తు చేశారు. చివరకు భవనాల తొలగింపు ప్రక్రియ పక్కనపెట్టి మిగిలిన కాస్త స్థలంలోనే ఇటీవల ఫుట్‌పాత్‌ల నిర్మాణం పూర్తిచేసి చేతులు దులిపేసుకున్నారు.


అండర్‌పాస్ నిర్మించనున్న ఆలుగడ్డబావి వంతెన

ఆగిన భవనాల కూల్చివేతలు

సెయింట్ జాన్స్ కూడలి– వైఎంసీఏ జంక్షన్ వరకు ఫోర్‌వే కోసం రహదారి విస్తరణ జరిగింది. ఈ రహదారి మధ్యలో అడ్డంకిగా మారిన పలు భారీ భవనాల కూల్చివేత ప్రారంభించేందుకు కూడా అప్పట్లోనే అధికారులు కసరత్తు చేశారు. కొన్ని రైల్వే భవనాల తొలగింపుకు కూడా రైల్వే అధికారుల అనుమతి లభించినట్టు జీహెచ్‌ఎంసీ అధికారులు పేర్కొన్నారు. ఎస్పీ రోడ్డులోని మరి కొన్ని భారీ భవనాలు విస్తరణలో భాగంగా తొలగించాల్సి ఉంది. సదరు భవనాల యజమానులతో నెలకొన్న న్యాయ సమస్యలకు కూడా పరిష్కారం లభించిందని చెబుతున్న అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.

ఫోర్‌వేకు అడ్డంకులు..

వైఎంసీఏ, సంగీత్, ఈశ్వరీబాయి, చిలకలగూడ జంక్షన్లను కలుపుతూ పూర్తిస్థాయి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ఆవరించి ఉన్న రహదారులను ఫోర్‌వేగా తీర్చిదిద్దాలన్నది జీహెచ్‌ఎంసీ లక్ష్యం. ఈ నాలుగు కూడళ్ల రహదారులను ఆసాంతం ఫోర్‌వేగా తీర్చిదిద్దేందుకు గతంలో ఇక్కడ పనిచేసిన జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వారి కృషి ఫలితంగానే ఇక్కడి ట్రాఫిక్ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం చూపేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కార్యాచరణ అమలు చేసే సమయంలో ఒక్కమారుగా సదరు అధికారులందరు మూకుమ్మడిగా బదిలీ కావడంతో విస్తరణ ప్రతిపాదనలు ఇక పెండింగ్‌లో పడినట్లే అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా విస్తరణ కోసం సాంకేతిక సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తేనే పనులు ప్రారంభిస్తామని జీహెచ్‌ఎంసీ అధికారులు చెబుతున్నారు.

అండర్‌పాస్ నిర్మాణం ఎప్పుడు?

ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా ఆలుగడ్డబావి వద్ద అండర్‌పాస్‌ను ఏర్పాటు కోసం అదే సమయంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అప్పట్లో ఇందుకోసం రూ.20 కోట్ల నిధులను జీహెచ్‌ఎంసీ కేటాయించింది. అటు రైళ్లు, ఇటు వాహనాల రాకపోకలను ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణం చేపట్టేలా కార్యచరణ సిద్ధం చేసుకున్నారు. ఆలుగడ్డబావి రైల్వే వంతెన వద్ద అండర్‌పాస్ నిర్మాణం కోసం కార్యచరణను సిద్ధం చేసుకున్నాక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో సదరు నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఆలుగడ్డబావి రైల్వేట్రాక్ వద్ద ఇప్పటికే రెండు అండర్‌పాస్‌లు ఉన్నాయి. తాజాగా మూడో అండర్‌పాస్‌ను నిర్మించడం కోసం రైల్వే అధికారులను పలుమార్లు సంప్రదించి ఒప్పించిన జీహెచ్‌ఎంసీ నార్త్‌జోన్ అధికారులు రూ.20 కోట్లు కేటాయించారు. ఎన్నికల కోడ్ తొలగిపోయినప్పటికీ ప్రభుత్వం మారిన నేపథ్యంలో అండర్‌పాస్ నిర్మాణం పనులు ఇప్పట్లో ప్రారంభించే అవకాశాలపై నీలినీడలు అలుముకున్నాయి.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి


ప్రజలతో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

రాంగోపాల్‌పేట్: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్ట, చుట్టలబస్తీ జేలైన్, ఎఫ్‌లైన్ తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జే-లైన్‌లో కలుషిత జలాల సమస్యను ఆయన దృష్టికి తేగా కొత్త సీవరేజీ, మంచినీటి పైప్‌లైన్ మంజూరయ్యాయని రెండ్రోజుల్లో పనులు ప్రారంభిస్తారన్నారు. అలాగే రోడ్లపై మురుగు నీటి పైప్‌లైన్ నుంచి మురుగు నీరు పారుతుందని వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సీ-లైన్‌లో నూతనంగా డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మించి మ్యాన్‌హోళ్ల నిర్మాణాన్ని అలాగే వదిలేశారని స్థానికులు ఫిర్యాదు చేయగా అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

అభయహస్తం కేంద్రం సందర్శన..

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ఎప్పటి లోగా పూర్తి చేస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రజలు అయోమయానికి గురి కావాల్సి వస్తోందని ఎమ్మెల్యే తలసాని పేర్కొన్నారు. డివిజన్‌లోని ప్రజాపాలన కేంద్రాన్ని ఆయన సందర్శించి అధికారులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట డీసీ శంకరయ్య, మాజీ కార్పొరేటర్లు అరుణగౌడ్, కిరణ్మయి, మల్లికార్జున్‌గౌడ్, జలమండలి డీజీఎం శశాంక్, మేనేజర్ సురేష్ ఉన్నారు.

పీహెచ్‌డీ కాలపరిమితిని ఎత్తివేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: పీహెచ్‌డీ కోర్సును పూర్తి చేసేందుకు ఓయూ అధికారులు విధించిన కాలపరిమితి ఎత్తివేయాలని పరిశోధన విద్యార్థులు బుధవారం రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణకు వినతి పత్రం సమర్పించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పీహెచ్‌డీకి కాలపరిమితిని విధించి విద్యార్థులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్‌డీలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి పూర్తి చేసే అవకాశం కల్పించాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్ డిమాండ్ చేశారు.

నేడు అనఘా వ్రతం

సనత్‌నగర్: మార్గశిర మాసం బహుళ అష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం ఉదయం 9.30 గంటలకు అనఘావ్రతం జరుగుతుందని ఈఓ శ్రీనివాసరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్టర్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకుని ఓయూలో నిర్వహించనున్న కేసీఆర్ కప్–2024 క్రికెట్ పోటీల వాల్ పోస్టర్‌ను బుధవారం వర్సిటీ గెస్ట్ హౌస్‌లో విడుదల చేశారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగే పోటీలలో మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ.25 వేల నగదును అందచేయనున్నట్లు నిర్వాహకులు వెంకటేష్‌గౌడ్ తెలిపారు.

బాలికను వేధిస్తున్న యువకుడిపై కేసు నమోదు

సనత్‌నగర్: బాలిక వెంటపడి వేధింపులకు పాల్పడుతున్న యువకుడిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ వరలక్ష్మి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట రసూల్‌పురాలోని శ్రీలంక బస్తీకి చెందిన యువతి (16) సికింద్రాబాద్‌లోని ఓ క్లాత్ స్టోర్‌లో పనిచేస్తుంది. ప్రతిరోజూ పనికి వెళ్లి వస్తున్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన కరీం వెంటపడి వేధిస్తున్నాడు. మంగళవారం ప్యారడైజ్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆమెను అడ్డుకున్న కరీం తనతో మాట్లాడాలని బెదిరించాడు. బాధితురాలు ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో వారు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలి


మాట్లాడుతున్న కిదాంబి శ్రీకాంత్

అడ్డగుట్ట: గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలని ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ అన్నారు. ఎంకేఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్ఆర్‌సీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోనెక్స్ సన్‌రైస్ ఆల్ ఇండియా జూనియర్ అండ్ 19–ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు ఆయన హాజరై మాట్లాడారు. క్రీడాకారులందరూ విజయ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ చాముండేశ్వరినాథ్, మెదక్ జిల్లా చైర్మన్ సీపీఎస్ రావు, ఆర్ఆర్‌డీబీఏ వైస్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మల్కా యశస్వి, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొరెడ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీరామ అక్షింతల ఊరేగింపు


నగర సంకీర్తనలో పాల్గొన్న బీజేపీ నేతలు

సనత్‌నగర్: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ సరఫరా చేసిన శ్రీరామ అక్షింతల వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. గడప గడపకూ అక్షింతల పంపిణీలో భాగంగా భారీ ఊరేగింపులు, నగర సంకీర్తనలు నిర్వహిస్తున్నా రు. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ విజయ గణప తి ఆలయం వద్ద నుంచి శ్రీరామ అక్షింతల ఊరేగింపును బీజేపీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షు డు నెమలి ఆనంద్ ఊరేగింపు ప్రారంభించారు. సనత్‌నగర్ బీకేగూడ ప్రాంతంలోని 60 ఫీట్ల రో డ్డు, ఎల్ఐజీహెచ్ కాలనీ, దాసారం బస్తీ, చాణక్యనగర్, కాలనీల్లో అయోధ్య అక్షింతల కలశాలను ఊరేగించారు. నిర్వాహకులు ఆకులత మహేష్ ఆధ్వర్యంలో జరిగి న కార్యక్రమంలో లింగంపల్లి నర్సింగరావు, సత్యనారాయణ, బాలనరసింహ, వి ద్యాధర్ రెడ్డి, శ్రీశైలంగౌడ్‌మా, శ్రీనివాసరావు, రమేష్, కుషల్, అశ్వని పాల్గొన్నారు.

ఓయూ విద్యార్థుల పాదయాత్ర ప్రారంభం



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ నుంచి చెరువుగట్టు జాతరకు కాంగ్రెస్ నేతలు, విద్యార్థి నాయకులు పాదయాత్రను చేపట్టారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు నోముల శేషుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పాటు వేముల వీరేశం అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే చెరువుగట్టుకు వస్తామని గతంలో విద్యార్థి నేతలు మొక్కు చెల్లించుకున్న నేపథ్యంలో ఈ పాదయాత్రను చేపట్టినట్లు పేర్కొన్నారు. రాజేష్, ఉదయ్‌కుమార్, శ్రీధర్‌గౌడ్, చనగాని దయాకర్, నరేష్, రెడ్డి శ్రీను, నల్లలత, నగేష్, అజయ్, పద్మ, ఉదయ్ పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



రసూల్‌పురా: మిలటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్) కార్యాలయం ఆవరణలో ఎంఈఎస్ ఎస్సీ ఎస్టీ సెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కేలండర్‌ను బుధవారం ఏసీసీడబ్ల్యూ ఈఎం రాములు, ఎస్సీ, ఎస్టీ సెల్ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి, జనరల్ సెక్రటరి ఉమా మహేష్, కోశాధికారి విజయ్‌కుమార్ చలమయ్య, తిరుమలరావు, హరికృష్ణ, లక్ష్మణ్, రమేష్‌లతో కలిసి ఆవిష్కరించారు.

సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి


శ్రీనివాసనగర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

చిలకలగూడ: దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బీజేపీ నాయకురాలు మేకల కీర్తి నేతృత్వంలో శ్రీనివాసనగర్‌లో ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సావిత్రీబాయి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరి, హర్షకిరణ్, అంబాలరాజు, భూషన్న, సాయియాదవ్, సతీష్, లత, సరిత, శ్రీకాంత్, రమేష్, అంజి, సందీప్, గిరి, శేఖర్ పాల్గొన్నారు.



ఉస్మానియా యూనివర్సిటీ: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఓయూ అధికారులతో పాటు దళిత, బహుజన, వామపక్ష తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వాళులర్పించారు.

బౌద్ధనగర్: అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించిన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించి ఆమె చిత్రపటానికి శివప్రసాద్, విష్ణు, రాజశేఖర్, బండ్ల గణేష్, రవి, లింగం, దశరథ్ నివాళి అర్పించారు.

అడ్డగుట్ట: సామాజిక విప్లవానికి నాంది పలికిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన పేర్కొన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని డీబీఎఫ్ ఆధ్వర్యంలో అడ్డగుట్ట, తుకారాంగేట్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పులి కల్పన పాల్గొని మాట్లాడారు.

శుభాకాంక్షల వెల్లువ


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ వీఆర్వో జేఏసీ అసోసియేషన్ సభ్యులు చైర్మన్ గొల్కొండ సతీష్, వైస్ చైర్మన్ మురళి, పలపాటి నరేష్, శేఖర్, మహేష్


సికింద్రాబాద్‌కు చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూరెళ్లి నాగరాజు గౌడ్ శ్రీకాంత్ యాదవ్, ఎర్ర నాగరాజు, శ్రీనివాస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవికి బేగంపేట సీనియర్ నాయకుడు గౌరపల్లి రమేష్, నరేష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. –సాక్షి జోన్ బృందం